నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 5 | సంచిక: 47 | బుధవారం, 16 జూలై 2026 | పేజీలు - | వెల : 3/-




## ప్రభుత్వ స్కూళ్లలో చదివితే సీఎం అవ్వచ్చు



**హైదరాబాద్: వాస్తవ తెల్లంగాణ** వనపర్తి జిల్లా దేవకద్రలో గవర్నమెంట్ బాలికల హైస్కూల్ ను సీఎం రేవంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వ స్కూళ్లలో చదివితే ముఖ్యమంత్రి అవ్వచ్చని... అందుకు తానే ఉదాహరణ అని సీఎం రేవంత్ అన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రభుత్వ స్కూళ్ళు కీలక పాత్ర పోషించాయని... చదివితే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని అన్నారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ స్కూళ్ళు పునరుద్ధరిస్తున్నామని...ప్రభుత్వ స్కూళ్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని అన్నారు సీఎం రేవంత్. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేకపోవడంతో విద్యార్థులు చేరలేదని.. ఎక్కువ మంది ప్రైవేటుకు వెళ్లారన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేకంగా దృష్టి సారించామని రేవంత్ చెప్పారు. వనపర్తి జిల్లా కొత్తకోటలో బాలికల హైస్కూల్ భవనాలను సీఎం ప్రారంభించారు. చదువుల్లో రాణించకపోతే.. క్రీడల్లో రాణించాలని.. మనకు మహమ్మద్ సిరాజ్, నిఖిత్ జరీన్ లు స్ఫూర్తి అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని అన్నారు. 26వేల ప్రభుత్వ స్కూళ్లలో 18 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని సీఎం రేవంత్ వివరించారు.

## గిరిజన ప్రాంతాల ప్రభుత్వాస్పత్రులకు కొత్తపాలసీ

**హైదరాబాద్:వాస్తవ తెల్లంగాణ** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహా, రాష్ట్రంలోని అన్ని గిరిజన, ఆదివాసీ ప్రాంతాల్లో ప్రభుత్వాస్పత్రుల బలోపేతానికి కొత్త పాలసీ తీసుకొస్తామని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రకటించారు. ఐటీడీఏల పరిధిలోని అన్ని ఏరియాస్పత్రుల్లో దశలవారీగా సిటీస్కాన్ సేవలను అందుబాటులోకి తీసుకొస్తామని హామీనిచ్చారు. అవసరమైన చోట కొత్త సబ్ సెంటర్లు, పీహెచ్‌సీలను మంజూరు చేస్తామనీ, కొన్నింటిని అప్‌గ్రేడ్ చేస్తామని హామీనిచ్చారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, కొత్తగూడెం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, డాక్టర్ తెల్లం వెంకట్రావు, కోరం కనుకయ్య, జారె ఆదినారాయణ, ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తూ, టీజీఎంఎస్ఐడీసీ ఎమ్‌డీ డాక్టర్ గౌరవ్ ఉప్పల్, వైద్యారోగ్య శాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ నరేంద్ర కుమార్, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రవిందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.. కొత్తగూడెం జిల్లాలోని ఏరియాస్పత్రుల్లో సీటీ స్కాన్ యంత్రాలను అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. పీహెచ్‌సీలలో 24 గంటలు వైద్య సేవలందించేలా అప్‌గ్రేడ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏజెన్సీలో



కరెంటు సమస్యరీత్యా పీహెచ్‌సీల్లోనూ జనరేటర్లను ఏర్పాటు చేయాలని కోరారు. కొత్తగూడెం మెడికల్ కాలేజీ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఎంసీహెచ్, జీజీహెచ్ నడుమ దూరమెక్కువ కాబట్టి ఎంసీహెచ్‌కు ప్రత్యేకంగా ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌ను నియమించాలని విన్నవించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. కొత్తగూడెం జిల్లాలోని ప్రతి మండలానికీ ఒక అంబులెన్స్ మంజూరు చేశామన్నారు. జిల్లాలో ఇప్పటికే ఏడు డయాలసిస్ సెంటర్లు ఉండగా, కొత్తగా మరో నాలుగు డయాలసిస్ సెంటర్లు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఏజెన్సీలోని అన్ని పీహెచ్‌సీల్లోనూ జనరేటర్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పట్వారీగూడెం, అన్నపెరటిపల్లి పీహెచ్‌సీలను అప్‌గ్రేడ్ చేస్తామనీ, గండుగులపల్లిలో కొత్త సబ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని హామీనిచ్చారు. కొమురారం ఆస్పత్రిని అప్‌గ్రేడ్ చేయడంతో పాటు, ఇల్లందు దవాఖానాలో ఐసీయూను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే డాక్టర్లు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలనీ, కొత్తగూడెం ఎంసీహెచ్‌లో డాక్టర్లు, సిబ్బంది హాజరును పర్యవేక్షించేందుకు డాక్టర్‌ను ప్రత్యేకంగా నియమించాలని ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని ఆస్పత్రుల డాక్టర్లు, సిబ్బంది అటెండెన్స్ మానిటరింగ్ కోసం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తున్న విషయాన్ని వివరించారు.

## 20న క్యూర్ ఎల్ఐజీ ఇండ్లకు శ్రీకారం

**హైదరాబాద్:వాస్తవ తెల్లంగాణ** గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్లతో పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేస్తున్న ప్రజా ప్రభుత్వం, ఇప్పుడు అదే సంకల్పంతో క్యూర్ పరిధిలో మరో చారిత్రాత్మక అడుగు వేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా క్యూర్ పరిధిలో దశల వారీగా లక్ష ఎల్ఐజీ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించనున్నట్టు అన్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే పరిపాలన అనుమతులు సైతం ఇవ్వడం జరిగిందని వివరించారు. మంగళవారం సచివాలయంలోని తన చాంబర్‌లో ఎల్ఐజీ ఇందిరమ్మ ఇండ్ల పై హౌసింగ్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీన క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఎల్ఐజీ ఇండ్ల పథకానికి శ్రీకారం చుడుతున్నామని ప్రకటించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, హైదరాబాద్ జిల్లా మంత్రి మహ్మద్ అజారుద్దీన్‌తో కలిసి పథకానికి సంబంధించిన విధివిధానాలు , దరఖాస్తుల ఆహ్వానం, అర్హతలు, టెండర్ల ప్రక్రియ, అమలు విధానం తదితర పూర్తి మార్గదర్శకాలను ప్రకటిస్తామని వివరించారు.2026-27 ఆర్థిక సంవత్సరంలో క్యూర్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఎల్ఐజీ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తొలి దశలో పైలట్ ప్రాజెక్టుగా ప్రతి నియోజకవర్గానికి కనీసం 500 చొప్పున, ఆయా స్థానిక పరిస్థితులనుబట్టి అవసరమైన చోట వెయ్యి వరకు నిర్మిస్తామన్నారు. క్యూర్ పరిధిలోని హైదరాబాద్, సైబరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ నియోజకవర్గాలల్లో స్థలాలను గుర్తించడం జరిగిందన్నారు. ఈ స్థలాలను ఇప్పటికే హౌసింగ్ విభాగం పొజిషన్ లోకి తీసుకుందనీ, ఎక్కడ ఎన్ని ఇండ్లు, ఎన్ని అంతస్తులు నిర్మించాలి, ఒక్కో ఫ్లాట్ విస్తీర్ణం, బిల్డింగ్ డిజైన్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి రెండు, మూడు రోజుల్లో తుది రూపును ఇస్తామని వెల్లడించారు.




## తెలంగాణలో సర్ ప్రక్రియ గడుపు పొడిగింపు



**హైదరాబాద్:వాస్తవ తెల్లంగాణ** సమగ్ర ఓటర్ జాబితా సవరణ ప్రక్రియ(ా×=) తెలంగాణలో ముమ్మరంగా సాగుతున్న విషయం తెలిసిందే. ఇంటింటికి ఫారాల పంపిణీ నెమ్మదిగా సాగుతోంది. ఈక్రమంలో సర్ ప్రక్రియ గడువును పెంచాలని ప్రతిపక్షాలతో పాటు పౌర సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం తాజాగా తెలంగాణలో వెలువడే తుది జాబితా ప్రక్రియ గడువును పెంచింది. రాష్ట్ర ఎన్నికల యంత్రాంగం చేసిన అభ్యర్థన మేరకు సవరించిన షెడ్యూల్ వెల్లడించింది. సర్ సర్వేలో భాగంగా బూత్ స్థాయి అధికారులు (దీూం) ఇంటింటికీ వెళ్లి చేసే పరిశీలన జూన్ 25 నుండి ఆగస్టు 3 వరకు కొనసాగుతుంది. అలాగే, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ ఆగస్టు 3 నాటికి పూర్తవుతుంది. ముసాయిదా ఓటర్ల జాబితా ఆగస్టు 10న విడుదల కానుంది. ఓటర్ జాబితాలో అభ్యంతరాలు లేదా క్లెయిమ్‌లను ఆగస్టు 10 నుండి సెప్టెంబర్ 9 వరకు దాఖలు చేయవచ్చు. ఆ తర్వాత అభ్యంతరాల పరిష్కార ప్రక్రియ ఆగస్టు 10 నుండి అక్టోబర్ 8 వరకు నిర్వహించబడుతుంది. తుది ఓటర్ల జాబితా అక్టోబర్ 12న విడుదల చేయనున్నట్లు ఈసీ పేర్కొంది. అయితే అంతకుముందు జూన్ 25 నుండి జూలై 24 వరకు తెలంగాణలో బూత్ స్థాయి అధికారి (దీూ) పర్యటనల షెడ్యూల్ ప్రకటించారు. జూలై 24 నాటికి పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణను పూర్తి చేయాల్సి ఉంది. ముసాయిదా ఓటర్ల జాబితాను జూలై 31న ప్రచురించాల్సి ఉండగా, ఆ తర్వాత జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాలను దాఖలు చేసే గడువు కొనసాగింది. నోటీసుల దశ మరియు క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారం సెప్టెంబర్ 28 వరకు కొనసాగనుండగా, తుది ఓటర్ల జాబితాను అక్టోబర్ 1న ప్రచురించాల్సి ఉంది. తాజా ఉత్తర్వులతో తెలంగాణ సర్ ప్రక్రియ గడువును పొడిగించింది.

## అంతర్జాతీయ ప్రమాణాలతో విమానాశ్రయాలను నిర్మించండి



హైదరాబాద్: **వాస్తవ తెల్లంగాణ** తెలంగాణ రాష్ట్రంలో నిర్మించనున్న వరంగల్ (మామునూరు), ఆదిలాబాద్ విమానాశ్రయాలను అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నిర్మించాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వ్యూహాత్మకంగా, వాణిజ్యపరంగా ఈ రెండు విమానాశ్రయాలకు ఉన్న సానుకూల అవకాశాలు, పరిస్థితులను సీఎం వివరించారు. మంగళవారం ఢిల్లీలోని పౌరవిమానయాన శాఖ కార్యాలయంలో రాజీవ్ గాంధీ భవన్‌లో రామ్మోహన్ నాయుడుతో సీఎం.రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వరంగల్ విమానాశ్రయ పనులపై కేంద్ర మంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. రైలు, రోడ్డు మార్గాలతో అనుసంధానమై ఉండడంతో పాటు కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, ఇతర పరిశ్రమలతో వరంగల్ కీలక నగరంగా ఉందని సీఎం తెలిపారు. రానున్న రోజుల్లో పారిశ్రామికంగా మరింతగా వరంగల్‌ను అభివృద్ధి చేస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు ముఖ్యమంత్రి తెలియజేశారు. ఉత్తర తెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మంతోపాటు నల్లగొండ జిల్లాలకు కేంద్రంగా వరంగల్ ఉంటుందని అన్నారు. వరంగల్ విమానాశ్రయంలో ఎంఆర్‌వో (మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్‌హాలింగ్), ఎయిర్‌కార్గో, హ్యాంగర్ వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే భూ సేకరణ పూర్తి చేసిన కారణంగా వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని కోరారు. 2028, జూన్ 2 నాటికి ఎయిర్‌పోర్ట్ పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణాలకు సంబంధించిన డిజైన్లపై కేంద్ర మంత్రి, సీఎం చర్చించారు. వరంగల్‌కు ఘనమైన చరిత్ర ఉన్నందున, కాకతీయ చరిత్ర, సంస్కృతికి అద్దం పట్టేలా డిజైన్లు ఉండాలని భావిస్తున్నట్టు సీఎం తెలిపారు. అందుకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సుముఖత వ్యక్తం చేశారు. ఆదిలాబాద్‌లో రక్షణ శాఖ ఆధ్వర్యంలో ఎయిర్ పోర్ట్‌తో పాటు పౌర విమానాశ్రయం నిర్మించాలని రామ్మోహన్ నాయుడును సీఎం కోరారు. రెండు ఎయిర్ పోర్టులకు అవసరమైన భూమిని సేకరిస్తామని సీఎం చెప్పారు. వరంగల్ విమానాశ్రయంలో మాదిరే ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌లోనూ ఎంఆర్‌వో, ఎయిర్‌కార్గో, హ్యాంగర్ వసతులు నెలకొల్పాలన్నారు. వరంగల్, ఆదిలాబాద్ రెండు విమానాశ్రయాల్లోనూ విమాన శిక్షణ సంస్థలను నెలకొల్పాలని సీఎం విజ్ఞప్తి చేశారు. (మిగతా 5లో..)

# ఛాంత్రో కి గూంజ్



**వాస్తవ తెల్లంగాణ డైయ్ న్యూస్ /.** దేశంలోని విద్యా వ్యవస్థలోని లోపాలు, నీట్ పరీక్ష పత్రాల లేకేజీ, విద్యా శాఖ మంత్రి అసమర్దత, కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా రాహుల్ గాంధీ గారి పిలుపు మేరుకు విద్యార్ధుల తరపున గొంతు వినిపించడానికి కాంగ్రెస్ పార్టీ బోయిన్ పల్లి లోని మల్లారెడ్డి గార్డెన్స్ లో "ఛాంత్రో కి గూంజ్" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

# అన్నారం 261 ప్రభుత్వ భూములను కాపాడాలి

**– గుమ్మడిదల తహసిల్దార్ కు మెజారిటీ వార్డు సభ్యుల వినతి**



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని అన్నారం గ్రామం సర్వే నంబర్ 261లోని ప్రభుత్వ భూములను ఆక్రమణల నుంచి కాపాడాలని కోరుతూ మెజారిటీ వార్డు కౌన్సిలర్లు బుధవారం తహసీల్దార్ పరమేశంకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ భూములపై అక్రమ కబ్జాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, వెంటనే క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి భూములను పరిరక్షించాలని కోరారు. భవిష్యత్తులో ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు తదితర ప్రజా అవసరాలకు ఈ భూములు ఉపయోగపడతాయని, వాటి రక్షణకు రెవెన్యూ శాఖ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అవసరమైతే ప్రభుత్వ భూమి చుట్టూ మున్సిపాలిటీ తరపున ఫెన్సింగ్ ఏర్పాటుకు సహకరిస్తామని తెలిపారు. అక్రమ ఆక్రమణలకు అడ్డుకట్ట వేసి ప్రభుత్వ భూములను పరిరక్షించేలా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు నరేందర్ రెడ్డి, రాజశేఖర్, మురళి, చక్రపాణి, రాజిరెడ్డి, సంజీవరెడ్డి, జైపాల్ రెడ్డి, కిషన్, విజయలక్ష్మి, సోనీ, వరలక్ష్మి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మనోహర్ చక్రవర్తి జన్మదిన వేడుకలు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోనితెలంగాణ తహసీల్దార్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీ మనోహర్ చక్రవర్తి వీ=ా గారి జన్మదిన వేడుకలు బాలాజీ గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసిపుష్పగుచ్ఛాలు అందజేసి పలువురు ప్రముఖులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం సలహాదారులు అమ్మిశెట్టి జయప్రకాష్, సదాశివపేట వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు గాంధీగారాజు, యువజన అధ్యక్షులు బుగ్గన మల్లికార్జున్, బాలాజీ గార్డెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ మహేష్ పాటేల్, బీర్నెల శిరీష్ తదితరులు పాల్గొని మనోహర్ చక్రవర్తి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో నిండి మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ సమాజ సేవలో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అభినందనలు తెలిపారు.

# లయన్స్ క్లబ్ ఆదర్శ ఆధ్వర్యంలో ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవం



**నదాశివపేట వాన్తవ తెలంగాణ న్యూన్** సంగారెడ్డి జిల్లా లోతారా ప్రభుత్వ కళాశాల రాజనీతి శాస్త్ర విభాగము ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా లయన్స్ క్లబ్ ఆదర్శ సహకారంతో ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రవీణ తెలిపినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సంగారెడ్డి జిల్లా లైన్స్ క్లబ్ ఆదర్శ అధ్యక్షులు లయన్ విజయేందర్ రెడ్డి, లయన్స్ క్లబ్ రీజినల్ కార్యదర్శి లయన్ వెంకటేశం మాట్లాడుతూ విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకుంటేనే ఉన్నత స్థాయిలో రాణించగలుగుతారనిఈ పోటీ ప్రపంచంలో నైపుణ్యాలు లేకుండా విజయము సాధించడం చాలా కష్టమని తెలిపినారు. విద్యార్థులు వారి వారి అభిరుచులకు అనుకూలంగా వారి వారి రంగాలలో నైపుణ్యాలుపెంపొందించుకొని, వాటిలో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని పేర్కొన్నారు. నైపుణ్యం అనేది ఎవరి వ్యక్తిగత ఆస్తి కాదని, ఎవరైతే తమ అభిరుచికి అనుకూలంగా ఏదైనా అంశములో నైపుణ్యాలను పెంపొందించుకుంటే ఆ రంగంలో ఉన్నత స్థాయిలో రాణించగలరు అని తెలిపినారు. నైపుణ్యాలతో విద్యకు సంబంధము లేదని, నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి విద్య ఒక మార్గంగా మాత్రమే ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కావున ప్రతి ఒక్కరు నైపుణ్యాలను పెంపొందించుకుంటే సమాజంలో మంచి గుర్తింపును పొందగలుగుతారని పేర్కొన్నారుఈకార్యక్రమములో సంగారెడ్డి జిల్లా లయన్స్ క్లబ్ ఆదర్శ రీజినల్ చైర్మన్ వెంకన్న మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఆదర్శ ఆధ్వర్యంలో వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపినారు. అదే విధంగా తారా ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు నీటి కొరతను ఎదుర్కొంటున్నందువల్ల దానికి సంబంధించి ఆర్ ఓ వాటర్ సదుపాయాన్ని విద్యార్థులకు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమములో గత నెలలో పదవీ విరమణ పొందిన డాక్టర్ జగదీశ్వర్ ని లయన్స్ క్లబ్ ఆదర్శ సంగారెడ్డి బృందము శాలువాతో సన్మానం చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆదర్శ డిస్టిక్ చైర్మన్ లయన్ రామప్ప, లయన్ ప్రకాష్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ నిర్మల రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ జోష్ణ, అధ్యాపక బృందము విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమం పాల్గొన్నారు.

# పోచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ..

**-పార్టీ బలోపేతంపై డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ పిలుపు**



**ఘాట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ మల్కాజ్గిరి కార్పొరేషన్ ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని పోచారం డివిజన్ నారాపల్లిలో, పోచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్రే రాజేష్ ఆధ్వర్యంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తోటకూర వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడం ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యత అని అన్నారు. పార్టీ సిద్ధాంతాలు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అలాగే Special Intensive Revision (SIR) కార్యక్రమం అత్యంత కీలకమైందని పేర్కొంటూ, పార్టీ దీూాలు ఇంటింటికి వెళ్లి ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడడంతో పాటు, ఎలాంటి అర్హత కలిగిన ఓటరు పేరు తొలగిపోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు.



ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేసి ప్రజలకు అవసరమైన సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళా నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పటాన్‌చెరులోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో స్థానిక ఎమ్మెల్యే శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో





**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరులో మండలం బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్ ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ, గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సరూర్‌నగర్ స్టేడియం వేదికగా కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇస్తూ 'నిరుద్యోగ డిక్లరేషన్' ప్రకటించారని గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ, యువజన సంక్షేమానికి సంబంధించి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఉద్యోగాల భర్తీకి అవసరమైన నియామక ప్రకటనలను సకాలంలో విడుదల చేయడంలో విఫలమైందని ఆరోపించారు. నిరుద్యోగ యువత, రైతులు, మహిళలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని పేర్కొంటూమ యువ సంగ్రామ సదస్సు ద్వారా ప్రభుత్వంపై ప్రజాస్వామ్యబద్ధమైన ఒత్తిడి పెరుగుతుందని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంమ ఉద్యోగ నియామకాలలో జాప్యం చేయడం ద్వారా విద్యార్థులు, నిరుద్యోగ యువత ఆశలను ప్రభుత్వం వమ్ము చేసిందని విమర్శించారుమయువత హక్కుల సాధనతో పాటు ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం ఈ నెలజూలై 18న హైదరాబాద్‌లో నిర్వహించనున్నయువ సంగ్రామ సదస్సు కు పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి యువతపార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై ప్రతి కార్యకర్త అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరికి అవగాహన కల్పించి, దరఖాస్తుల ప్రక్రియను సక్రమంగా పూర్తి చేయించేలా కృషి చేయాలని కోరారు.

ఎస్ఐఆర్ అమలులో పటాన్‌చెరు నియోజకవర్గాన్ని రాష్ట్రానికి ఆదర్శంగా నిలబెట్టేందుకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి కో-ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్ మాజీ జడ్పీటీసీ గడీల శ్రీకాంత్ సీనియర్ నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్ ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులుపార్టీ సీనియర్ నాయకులుయువ నాయకులు, మహిళా నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, వీూ= యువసేన సభ్యులుఈకార్యక్రమంలోపాల్గొన్నారు.

# తార ప్రభుత్వ కళాశాల 49వ వార్షికోత్సవం



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాలో తారా ప్రభుత్వకళాశాలయొక్క 49వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రవీణ తెలిపారుతారా ప్రభుత్వ కళాశాల జులై 15 1977లో కళాశాల దాత శ్రీమతి తారా స్వరూప్ ఆనాడు రెండు లక్షల కార్పస్ పండును కట్టి 23 ఎకరాల భూమిని ఇవ్వడం జరిగిందని నాడు ఏర్పడిన ఆ కళాశాల నేడు మహావృక్షమై అనేక మంది విద్యార్థిని విద్యార్థులకు విద్యను అందించడంలో సరస్వతి మందిరంగావెలుగుందుతుందని పేర్కొన్నారు ఆనాడు బిఏ మరియు బీకాం అనే రెండు గ్రూపులు 232 విద్యార్థులతో ప్రారంభమైన కళాశాల నేడు 46 కోర్సులు మరియు 10 పోస్ట్ గ్రాడ్యుయేషన్ ప్రోగ్రాం తో ఒక మినీ యూనివర్సిటీగా వెలుగొందుతుందని పేర్కొన్నారు. తెలంగాణలో ఏ ప్లస్ గ్రేడ్ పొందిన కళాశాలలో తారా కళాశాల ఒకటని తెలంగాణలోని 10 ప్రభుత్వ కళాశాలలో కళాశాల ఒకటని పేర్కొన్నారు. తారా ప్రభుత్వ కళాశాలకు రాష్ట్రస్థాయిలోనే కాకుండా జాతీయస్థాయిలో మంచి గుర్తింపు ఉందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా లైన్స్ క్లబ్ ఆదర్శ అధ్యక్షుడు లయన్ విజయేందర్ రెడ్డి రీజినల్ చైర్మన్ లయన్ వెంకన్న, రీజినల్ కార్యదర్శి లయన్ వెంకటేశం, సంగారెడ్డి జిల్లా లైన్స్ క్లబ్ ఆదర్శ కార్యదర్శి లయన్ రామప్ప, సభ్యులు లయన్ ప్రకాష్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ నిర్మల కళాశాల వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపక బృందము విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సదాశివాపేట్ పట్టణం లో పర్యటించిన నరేన్ దేశ్ పాండే



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని 173.172.171.174.177.178.181.184.187.167.168.169. పోలింగ్ బూత్‌లలో జరుగుతున్న రాజూవఎఱఖశ్రీ ×త్వఅంఱజవ =వజఱంఱశీఅ ా×=) కార్యక్రమాన్ని పరిశీలించిన దీూా 1 సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ నరేన్ దేశ్ పాండే ఈ సందర్భంగా బూత్ స్థాయిలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను సమీక్షించి, సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు అందించడం జరిగింది. ఓటర్లు తమ ఓటరు వివరాలను సరిచూసుకుని, అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించి ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సూచించడం జరిగిందిఈ కార్యక్రమం లో కె రవీందర్ బి కుమార్ ఓదెల మాణిక్యారావ్ శివలింగం దారరాజేష్ గణపురం శేఖర్ గొల్లపల్లి శ్రీనివాస్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 6,240 కుటుంబాల అతి పెద్ద కాలనీ కి పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయాలి

## డి జి పి కార్యాలయం లో వినతి పత్రం అందించినా ప్రతినిధుల బృందం...






**ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ రాంపల్లి డబుల్ బెడ్ కాలనీ వాసులు ప్రతినిధుల బృందం తెలంగాణ డీజీపీ కార్యాలయం, హైదరాబాద్ ను సందర్శించి, రాంపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో పోలీస్ అవుట్‌పోస్ట్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం సమర్పించింది. మన రాంపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో 6,240 కుటుంబాలు నివసిస్తున్నాయి.

హిందూ, ముస్లిం, క్రైస్తవ తదితర అన్ని మతాలకు చెందిన ప్రజలు ఇక్కడ నివసిస్తున్నారు. ఇంత పెద్ద కాలనీ అయినప్పటికీ, మన ప్రాంతంలో పోలీస్ స్టేషన్ లేదా పోలీస్ అవుట్‌పోస్ట్ లేకపోవడం వల్ల అత్యవసర పరిస్థితులు, నేరాలు లేదా శాంతి భద్రతలకు సంబంధించిన సమస్యలు వచ్చినప్పుడు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఇంతకుముందు కూడా సీపీ కార్యాలయం మరియు జిల్లా కలెక్టర్ కి వినతిపత్రాలు సమర్పించాము. అయితే సిబ్బంది కొరత కారణంగా ప్రస్తుతం పోలీస్ అవుట్‌పోస్ట్ మంజూరు కాలేదని అధికారులు తెలిపారు. అందువల్ల బుధవారం తెలంగాణ డీజీపీ కి మరోసారి వినతిపత్రం సమర్పించి, రాంపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో వెంటనే పోలీస్ అవుట్‌పోస్ట్ ఏర్పాటు చేసి, 6,240 కుటుంబాల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరాము. ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ మన వినతిని సానుకూలంగా పరిశీలించి త్వరలోనే పోలీస్ అవుట్‌పోస్ట్‌ను మంజూరు చేస్తారని ఆశిస్తున్నాము అని రాంపల్లి డబుల్ బెడ్ రూం కాలనీ వాసులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని వృద్ధిలోకి రావాలి....

## శంకర్ పల్లి మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్..




**శంకర్ పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** విద్యార్థులు ఇష్టపడి బాగా చదువుకొని వృద్ధిలోకి రావాలని శంకర్ పల్లి చైర్ పర్సన్ సాత ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి ఎంతో పాటుపడుతున్నదని తెలిపారు. అందులో భాగంగా విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం అందిస్తున్నదని చెప్పారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యోగేష్, వైస్ చైర్మన్ జూలకంటి జూలకంటి శ్వేతా పాండురంగారెడ్డి, కౌన్సిలర్లు ఫైముదా బేగం, అశోక్, గణేష్, గిరిజ చంద్రశేఖర్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యా బలోపేతానికి ప్రతి ఓటు హక్కు అమూల్యమైనది పి ఏ సి చైర్మన్ గాంధీ



**కూకట్ పల్లి జులై 15 (వాస్తవ తెలంగాణ )** కూకట్ పల్లి మునిసిపల్ అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ, పి జె ఆర్ నగర్ కాలనీలో సర్ కార్యక్రమంలో డీసీ చాముండేశ్వరి మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ప్రతిష్ఠాత్మకంగా మారిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ– సర్ లో భాగంగా ప్రతీ ఒక్కరు తమ వివరాలను ఎన్యుమరేషన్ పత్రంలో పూర్తి వివరాలు నింపి , సంతకం చేసి బి ఎల్ ఓ లకు అందచేయాలని, ప్రతి దశను స్పష్టంగా తెలుసుకొని సరైన వివరాలతో మీ ఫారమ్‌ను పూర్తి చేయాలని. ఏవైనా సందేహాలుంటే మీ బూత్ లెవల్ ఆఫీసర్లను సంప్రదించలని తెలిపారు . రాజ్యాంగం మనకు కల్పించిన గొప్ప ఆయుధం ఓటు హక్కు అని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన గొప్ప ప్రజాస్వామ్య దేశం మనది అని, ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి ఓటు అమూల్యమైనది. ఓటు హక్కు కోల్పోతే ప్రజాస్వామ్య మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుంది.కావున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సర్ కార్యక్రమంలో పాల్గొని తమ అమూల్యమైన ఓటు ను నమోదు చేసుకోవాలని తెలియచేశారు.

## సర్ పై సమీక్ష సమావేశం లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు



**కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ )** కూకట్ పల్లి మునిసిపల్ హైదర్ నగర్ చందానగర్ డివిజన్ బుధవారం లలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు. ఈ సందర్భంగా నాయకులతో సర్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు.. ప్రధానంగా ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం పై ప్రజలకు ఉన్న సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ఉందని. ఎప్పటికప్పుడు బి.ఎల్.ఎ, బి.ఎల్.ఓ లకు అందుబాటులో ఉండి ఏదైనా సమస్య ఉంటే వాటిని సరి చేయాలని.. అలాగే ఓటర్ల ఎవరైనా అందుబాటులో లేనప్పుడు వారి సమాచారం సేకరించి తిరిగి మళ్లీ బి.ఎల్.ఎ..బి.ఎల్.ఓ లకు వారి సమాచారం అందించి వారి ఓటును పరిరక్షించాల్సిన బాధ్యత మనపై ఉందని సూచించారు ఓటును కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు.. ఆఫీసర్లు ఇంటికి వచ్చినప్పుడు ఏమైనా సందేహాలు ఉంటే అక్కడికక్కడే తెలుసుకుని వారు ఇచ్చిన దరఖాస్తు నింపి ఇవ్వాలని సూచించారు.

## చక్రిపురం లో 72 సంవత్సరాల గుర్తు తెలియని వృద్ధుడి శవం లభ్యం..



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోచక్రిపురం, అరుణాచలం వైన్స్ ప్రక్కన, సుమారు లి72 సంవత్సరాల వయస్సు గల గుర్తుతెలియని వృద్ధుడులి మృతి చెందినట్లు సమాచారం అందడంతో పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.అనంతరం పంచనామా తదితర చట్టపరమైన చర్యలు చేపట్టి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం లిగాంధీ ఆసుపత్రి, సికింద్రాబాద్‌లికు తరలించారు. మృతుని వివరాలు తెలియరాలేదు. మృతుని గుర్తింపు కోసం పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ మృతుడి గురించి ఎవరికైనా సమాచారం తెలిసి ఉంటే కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించవలసిందిగా కోరడమైనది.

## కుషాయిగూడ లో స్మార్ట్ డ్రైన్ పనులను పరిశీలించినా బొంతు శ్రీదేవి యాదవ్..






**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం కుషాయిగూడ డివిజన్ పరిధిలోని డి మార్ట్ నుండి సాయి నగర్ కాలనీ వరకు జరుగుతున్న స్టార్మ్ వాటర్ డ్రైన్ పనులను బుధవారం మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మరియు పోలీస్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా బొంతు శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ, తాను స్టాండింగ్ కౌన్సిల్ సభ్యురాలిగా ఉన్నప్పుడు రూ. 3 కోట్ల 75 లక్షలతో ఈ స్టార్మ్ వాటర్ డ్రైన్ పనులు సాంక్షన్ అయ్యాయని తెలిపారు. కుషాయిగూడలో వర్షపు నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసమే ఈ పనులు చేపట్టడం జరిగిందన్నారు.రానున్న బోనాల పండుగ దృశ్య కుషాయిగూడ పోచమ్మ ఆలయం పక్కనుండే ఈ పనులు జరుగుతున్నందున, బోనాల సమయంలో భక్తులకు, ముఖ్యంగా మహిళలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని బొంతు శ్రీదేవి యాదవ్ అధికారులను ఆదేశించారు.పనుల నాణ్యత, వేగం పై అధికారులతో చర్చించి, సకాలంలో పనులు పూర్తి చేయాలని సూచించారు. పండుగ సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు తెలిపారు.ప్రజల భద్రత, సౌకర్యమే తమ ప్రథమ ప్రాధాన్యత అని బొంతు శ్రీదేవి యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సీఐ మల్లేష్, ఎస్ ఐ మధు, ఏఈ స్రవంతి డివిజన్ కాంగ్రెస్ నాయకులు కుషాయిగూడ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ జన్మదిన వేడుకలు



**కూకట్ పల్లి జులై 15 (వాస్తవ తెలంగాణ )** కూకట్‌పల్లి ఎన్‌కేఎన్‌ఆర్ గార్డెన్స్ లో బుధవారం కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టీపీసీసీ ఉపాధ్యక్షులు కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా అపూర్వ జనసందోహం మధ్య అత్యంత ఘనంగా నిర్వహించారు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కమ్మ సంఘం నాయకులు, సామాజిక సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున హాజరై రమేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. పూలమాలలు, పుష్పగుచ్ఛాలు, శాలువాలు, జ్ఞాపికలతో రమేష్ ని ఘనంగా సత్కరించారు. కార్యకర్తల , శుభాకాంక్షలతో ఎన్‌కేఎన్‌ఆర్ గార్డెన్స్ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ, తనపై చూపుతున్న అపారమైన ప్రేమ, ఆదరణ, అభిమానానికి ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ జన్మదినాన్ని కేవలం సంబరంగా కాకుండా ప్రజా సేవకు మరింత అంకితమయ్యే సంకల్ప దినంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధి, పేదల సంక్షేమం, యువతకు అవకాశాలు కల్పించడం, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు.



# జర్నలిస్ట్ కు బెదిరింపులు. టి డబ్ల్యు జె ఎఫ్ తో కలిసి కీసర పిఎస్ లో ఫిర్యాదు..

-ప్రతి జర్నలిస్ట్ కు ఎల్లప్పుడూ,ఎంతవరకైనా అండగా టిడబ్ల్యుజెఎఫ్..



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్** మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ లోని కుందన్ పల్లి కుందన్ మనీషా కాలనీలో రోడ్డు ఏంక్రోచ్మెంట్ వార్త రాసిన రిపోర్ట్రర్ కు బెదిరింపులు చేసినా ఘటన చోటు చేసుకుంది. కీసర సర్కిల్ జర్నలిస్ట్ ఇంటిపై దాడికి పాలుపడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కీసర పోలీసులను మేడ్చల్ జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు కోరారు పూర్తి వివరాలలోకి వెళ్తే కీసర సర్కిల్ సూర్య వెలుగు రిపోర్ట్రర్ శివారెడ్డి కుందన్ మనీషా కాలనీ లో ఓ ఇంటి యజమాని రోడ్డు కబ్జాచేసి నడి రోడ్డుమీద పెద్ద పెద్ద బండ రాళ్లు పెట్టడం వలన జరిగే ప్రమాదాలు ఇబ్బందులపై వార్త రాయడం జరిగింది. దీనిపై ఆ ఇంటి యజమాని మా పైనే వార్త రాస్తవా అంటూ కొందరు వ్యక్తులతో కలిసి రిపోర్ట్రర్ శివారెడ్డి ఇంటిపై దాడికి పాలుపడినట్టు పోలీసులకు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యాక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు గుమ్మడి ప్రసాద్, జిల్లా అద్యక్ష్యుడు మల్లేష్ గౌడ్, కార్యదర్శి బనావత్ రవి నాయక్, విష్ణు, సత్యం, శ్రీనివాస్ రెడ్డి , బాలకృష్ణ, నర్సింహా, శ్రీకాంత్ తదితరు ఉన్నారు.

# యువత సామాజిక సేవ కార్యక్రమాలలో పాల్గొనాలి..

## ప్రధానోపాధ్యాయుడు మర్పల్లి అశోక్..



**శంకర్ పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** సామాజిక సేవా కార్యక్రమాలలో తన వంతు సహకారాన్ని అందిస్తానని అంతారం సతీష్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని షాబాద్ మండలం ప్రాథమిక పాఠశాల మన్మర్రి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు భోజనం చేయడానికి అవసరమైన స్టీల్ ప్లేట్లను,వాటర్ బబుల్స్,మరియు ప్లాస్టిక్ స్టూల్ విరాళంగా బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ లాలాపేట బందెయ్య మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మర్పల్లి అశోక్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు.విద్యార్థులు పరిశుభ్రమైన వాతావరణంలో మధ్యాహ్న భోజనం చేయడానికి ఈ ప్లేట్లు ఎంతగానో ఉపయోగపడతాయని, విద్యార్థులందరూ కూడా ఒకే రకమైన ప్లేట్లలో భోజనం చేయడం వలన సామాజిక సమతుల్యత కొనసాగుతుందని, మధ్యాహ్నం భోజనం చేయడానికి ప్లేట్లు తెచ్చుకోలేని విద్యార్థులు ఎవరు కూడా న్యూనత భావానికి గురికాకుండా, తోటి విద్యార్థులందరి దగ్గర ఒకే రకమైన ప్లేట్లు ఉండడం వలన మానసిక స్థైర్యం మెరుగుపడుతుందని, భవిష్యత్తులో కూడా విద్యార్థుల అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెందరికో స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంతారం సతీష్ ను గ్రామ సర్పంచ్ లాలాపేట బందయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరుపల్లి అశోక్, గ్రామస్తులు బేగరి అంజయ్య, బేగరి బందెయ్య, బేగరి జంగయ్య, దండు నర్సింహులు, శాగంటి ప్రకాష్,బేగరి ప్రకాష్ పాఠశాల ఉపాధ్యాయులు వెంకటమ్మ, శ్రీలత, అనురాధ, చంద్రకళ, కుక్ కం హెల్పర్ శ్యామలమ్మ, మల్లమ్మ మరియు విద్యార్థులు వారిని అభినందిస్తూ, సతీష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో జాప్యం వద్దు

-ముఖ్యమంత్రి వెంటనే చొరవ తీసుకుని పరిష్కరించాలి
- సమాచార్ భవన్ ఎదుట నిరసన లో టిడబ్ల్యూజెయఫ్ డిమాండ్
- ధర్నా సక్సెస్ వందలాదిగా తరలివచ్చిన జర్నలిస్టులు
-మీడియా అకాడమీ శిక్షణా తరగతుల్లో వివక్షను సహించం. రాష్ట్ర నాయకులు..






**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెయఫ్) డిమాండ్ చేసింది. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. నిత్యం అష్ట, కష్టాలను అనుభవిస్తున్న పాత్రికేయుల ఇబ్బందులను మానవతా దృక్పథంతో అర్థంచేసుకుని యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కోరారు. బుధవారం హైదరాబాద్ మసాబ్ ట్యాంక్ లోని సమాచార శాఖ కమిషనరేట్ ఎదుట జరిగిన ధర్నాలో రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన వండాలాది మంది జర్నలిస్టులు హాజరై...తమ సమస్యలు పరిష్కరించాలని ప్లకార్డులు పట్టుకొని పెద్దపెట్టున నినాదాలు చేశారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, ఉచిత ఆర్టీసీ బస్సు, మెట్రో రైలు పాసులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ అక్రిడిటేషన్ కార్డుల జారీ లో పక్షపాతం చూపుతున్నారని ఫెడరేషన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేసారు. అర్హులైన జర్నలిస్తులు అందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. యూనియన్ల పేర విభజన రాజకీయాలు చేయొద్దని హితవు పలికారు. జర్నలిస్టుల పట్ల వివక్ష చెల్లదని స్పష్టం చేసారు. మీడియా అకాడమీ జర్నలిస్టులు అందరి తరపున బాధ్యత తీసుకోవాలని సూచించారు. వివక్షకు తావులేకుండా... మీడియా అకాడమీ శిక్షణా తరగతులు నిర్వహించాలని కోరారు. స్టేట్ లెవెల్ అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో దరఖాస్తులు తిరస్కరించి.. తరువాత తమకు నచ్చిన వారికే కార్డులు ఇవ్వడాన్నీ ఫెడరేషన్ తప్పు పట్టింది. ప్రజా స్వామ్య వ్యవస్థలో నియంతృత్వం చెల్లదని హెచ్చరించింది. ధర్నాకు అధ్యక్షత వహించిన ఫెడరేషన్ రాష్ట్ర యాక్టింగ్ ప్రెసిడెంట్ పి రాంచందర్, ప్రధాన కార్యదర్శి బి బసవపున్నయ్య మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రెడిటేషన్ కమిటీ ల్లో అనధికారికంగా నియమించిన వారిని తొలగించాలనీ, ఈ విషయం పై విచారణ నిర్వహించాలని డిమాండ్ చేశారు. పదవుల్లో ఉన్న పెద్దమనుషులు మీడియా కు, ప్రభుత్వానికి గుర్తింపు వచ్చేలా వ్యవహరించాలి కానీ, బద్నాం చేసేలా నడుచుకోవద్దాని ఫెడరేషన్ హితవు పలికింది. ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్టుగా ఫ్యూచర్ సిటీ లో ఇండ్ల స్థలాల ప్రక్రియ ను ప్రారంభించాలనీ, క్యాబినెట్ సబ్ కమిటీకి తగిన ఆదేశాలివ్వాలని ముఖ్యమంత్రిని ఫెడరేషన్ నాయకులు కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఉచితంగా ఆర్టీసీ బస్సు, మెట్రో రైలు పాసులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రైల్వే పాసుల పునరుద్ధరణకు సంబంధించి కేంద్రం పై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలనీ, ప్రధానికి సీఎం రేవంత్ రెడ్డి లేఖ రాయాలని కోరారు. నిరసన కార్యక్రమానికి పలు జిల్లాల నుంచి జర్నలిస్టులు హాజరయ్యారు. ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ఎల్గొయి ప్రభాకర్, తాటికొండ కృష్ణ, బి రాజశేఖర్ మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో జాప్యం సరికాదనీ,ముఖ్యమంత్రి వెంటనే చొరవ తీసుకుని పరిష్కరించాలన్నారు. డీజే ఎఫ్ టి ప్రధాన కార్యదర్శి మస్తాన్ మాట్లాడుతూ, డెస్క్ జర్నలిస్టులకు పూర్తి స్థాయిలో అక్రిసిటేషన్లు ఇవ్వాలని కోరారు. ఉపాధ్యక్షులు గుడిగ రఘు, కార్యదర్శులు చంద్రశేఖర్, గండ్ర నవీన్, మాణిక్ ప్రభు, సలీమా, నిరంజన్,వెంకటేష్, దామోదర్, ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, శ్రీనివాస రెడ్డి, నాయకులు దువ్వా సాగర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శేరిబాయి గణేష్, మేడ్చల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మల్లేష్ గౌడ్, రవి నాయక్, నాయకులు హరి ప్రసాద్, సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఐ రాంబాబు, బి రాంబాబు,నాగర్ కర్నూల్ కార్యదర్శి వెంకటస్వామి, నాయకులు రాంచందర్, వనపర్తి అధ్యక్షుడు రాము, నాయకులు జ్ఞానేశ్వర్, జోగులాంబ గద్వాల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు జాన్, నాయకులు రంగముని, ఫెడరేషన్ నాయకులు శశికళ, విజయ, మణిమాల. రాణి, రేనయ్య, భాస్కర్, జే ఎన్ జే నాయకులు అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో విమానాశ్రయాలను నిర్మించండి

హుస్సేన్ సాగర్ నుంచి ప్రకాశం బ్యారేజీకి సీ ప్లేన్‌లు నడిపే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. అందుకు అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని కేంద్ర మంత్రి సీఎంకు సూచించారు. సమావేశంలో నల్లగొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, ఆర్ అండ్ బీ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వికాస్ రాజ్, ప్రభుత్వ సలహాదారు, ఎక్స్ అఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రెటరీ కె.రామకృష్ణారావు, స్పెషల్ సెక్రెటరీ కోఆర్డినేషన్ అద్వైత్ కుమార్ సింగ్, పౌరవిమానయాన శాఖ కార్యదర్శి మురళీధర్ మోహోల్, ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మెన్ విపిన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధికి రాజకీయాలతో సంబంధం లేదు: రేవంత్ రెడ్డి** అభివృద్ధికి రాజకీయాలతో సంబంధం లేదనీ, రాజకీయాలను ఎన్నికల సమయానికే పరిమితం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడితో భేటీ అనంతరం సీఎం విలేకరులతో మాట్లాడారు. దేశాల అభివృద్ధిలో విమానాశ్రయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని గుర్తుచేశారు. తెలంగాణలోనూ విమానాశ్రయాల అభివృద్ధి ద్వారా యువతకు ఉద్యోగాల కల్పన, అభివృద్ధికి పాటుపడుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం వివిధ అంశాల్లో తమకు సహకరిస్తున్నదనీ, ఎక్కడైనా సమస్యలుంటే కేంద్ర మంత్రులను కలిసి చర్చిస్తున్నామని తెలిపారు. ఏదైనా సమాచారలోపం ఉంటే దానిని పరస్పరం మార్చుకోవడం ద్వారా అధిగమిస్తున్నామని వివరించారు. అభివృద్ధికి సంబంధించిన అనేక అంశాల్లో కేంద్ర మంత్రులను కలిసేందుకు ఢిల్లీకి వస్తున్నామని, దానిపైనా రాజకీయాలు చేయడం సరికాదని అభిప్రాయపడ్డారు.

# పలు గ్రామాల్లో ఎస్ఐఆర్ కేంద్రాల పరిశీలన

## ఓటరు నమోదును నిర్లక్ష్యం చేయొద్దని బీఎల్ఓలు, బీఎల్ఏలకు బీఆర్ఎస్ నాయకుల సూచన



**వాస్తవ తెలంగాణ చిన్నకోడూరు సిద్దిపేట జిల్లా ప్రతినిధి జులై 15** చిన్నకోడూరు: పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ కేంద్రాలను బీఆర్ఎస్ నాయకులు పరిశీలించి, ఓటరు నమోదు ప్రక్రియను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయవద్దని బీఎల్ఓలు, బీఎల్ఏలకు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే శ్రీ తన్నీరు హరీష్ రావు గారు హోటల్ నిర్వహణ ద్వారా జీవనోపాధి పొందుతున్న కుటుంబానికి అందించిన టీ స్టాల్‌ను బీఆర్ఎస్ నాయకులు ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తూ రైతులకు సకాలంలో సాగునీరు అందించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రైతులను నిర్లక్ష్యం చేయడం వల్ల వ్యవసాయ రంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందన్నారు. "ఎద్దేడ్చిన ఎవసం -- రైతేడ్చిన రాజ్యం బాగుపడిన చరిత్ర లేదు" అనే సామెతను గుర్తు చేస్తూ, రైతు సంక్షేమాన్ని విస్మరించిన ఏ ప్రభుత్వమూ ప్రజల మద్దతు పొందలేదని ఏలేటి రాధాక్రిష్ణ శర్మ, కూర మాణిక్యారెడ్డి, కాముని శ్రీనివాస్ లు పేర్కొన్నారు.ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడుతున్న కరువు పరిస్థితులను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవడం లేదని విమర్శించారు. గతంలో చంద్రబాబు నాయుడు రైతులను నిర్లక్ష్యం చేసిన విధానాన్నే నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని ఆరోపించారు. వెంటనే కన్నెపల్లి నుంచి ప్రాజెక్టులను నింపి రైతులకు సాగునీరు అందించే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.అలాగే, కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్‌లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోసి రక్తం చల్లుత అని చేసినట్లు ప్రచారంలో ఉన్న హింసాత్మక వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ప్రజాప్రతినిధిగా ఇటువంటి వ్యాఖ్యలు చేయడం తగదని,

హింసను ప్రేరేపించే వ్యాఖ్యలపై పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.మండలం లోని పలు గ్రామాల్లో మృతుల కుటుంబాలను పరమార్చించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏలేటి రాధాకృష్ణ శర్మ, మాజీ ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాముని శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ ములకల కనకరాజు, కాముని ఉమేష్ చంద్ర, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, కొండం రవీందర్ రెడ్డి, మేడికాయల వెంకటేశం, కీసరి పాపయ్య, మోసర్ల మధుసూదన్ రెడ్డి, కాల్వ ఎల్లం, కిస్టాపూర్ సర్పంచ్ రాజిరెడ్డి, రేగుల దేవయ్య, నముండ్ల హరీష్, గడ్డం రాజేశం, బండిపల్లి రాజవ్వ, కామ శ్రీనివాస్, వనాకర్ రెడ్డి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## లింగాల గ్రామపంచాయతీ సర్ ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ కార్యక్రమంలో ఉన్నతాధికారులతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే.





**వాస్తవ తెలంగాణ నాగర్కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 15):** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన సర్ ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఉన్నతాధికారులతో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన అక్కడ జరుగుతున్న ఓటర్ నమోదు, మ్యాపింగ్ ప్రక్రియకు సంబంధించిన ఫారాలను (ఫంలను) స్వయంగా పరిశీలించారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, నిర్దేశిత సమయంలోగా ఈ ప్రక్రియను అత్యంత వేగంగా మరియు పారదర్శకంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా, అక్కడకు వచ్చిన ప్రజలతో ఎమ్మెల్యే నేరుగా మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యతను వివరిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ సర్ ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ ద్వారా తమ ఓటును నమోదు చేసుకోవాలని, ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.

## అచ్చంపేట పట్టణంలోని 18వ వార్డులో ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ నిర్వహించిన ఎమ్మెల్యే.





**వాస్తవ తెలంగాణ నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 15):** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని 18 వ వార్డులో బుధవారం ఉదయం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మార్నింగ్ వాక్కు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నాం అని పట్టణంలోని ప్రతి వార్డులో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి అన్ని మౌలిక సదుపాయాలను దశలవారీగా కల్పిస్తున్నాం అని అన్నారు.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వెంటనే పరిష్కరించే లక్ష్యంతో ప్రతి వార్డులో మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

ప్రజల సహకారంతో అచ్చంపేటను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# భారత్, చైనాపై మెత్తబడ్డ అమెరికా

- 500శాతం నుంచి 100శాతానికి టారిఫ్
- రష్యాపై ఆంక్షల బిల్లును సవరించిన అమెరికా చట్టసభ సభ్యులు
- రష్యా చమురు కొనే భారత్, చైనా వంటి దేశాలపై టారిఫ్‌ల భారం తగ్గింపు
- అధ్యక్షుడికి టారిఫ్‌ల విధింపు, మినహాయింపులపై ప్రత్యేక అధికారాలు

రష్యాపై కఠిన ఆంక్షలు విధించేందుకు ఉద్దేశించిన బిల్లులో అమెరికా చట్టసభ సభ్యులు కీలక మార్పులు చేశారు. ముఖ్యంగా రష్యా నుంచి భారీగా చమురు, సహజవాయువు కొనుగోలు చేస్తున్న భారత్, చైనా వంటి దేశాలపై విధించాలనుకున్న టారిఫ్‌ల తీవ్రతను గణనీయంగా తగ్గించారు. ఈ పరిణామం ప్రపంచ ఇంధన మార్కెట్లలో నెలకొన్న సున్నిత పరిస్థితుల నడుమ భారత్, చైనాలకు పెద్ద ఊరటనిచ్చింది. ఈ రెండు దేశాలు అమెరికా నిర్ణయాన్ని స్వాగతించాయి. ఉభయపక్షాల మద్దతు ఉన్న ఈ సవరించిన బిల్లును మంగళవారం చట్టసభలో ఆవిష్కరించారు. దీనికి ఇటీవల మృతి చెందిన రిపబ్లికన్ సెనేటర్ లిండ్సే గ్రాహం, డెమొక్రాటిక్ సెనేటర్ రిచర్డ్ బ్లూమెంథాల్ నేతృత్వం వహించారు. గతంలో రష్యా నుంచి ఇంధనం కొనే టాప్‌5 దేశాలపై గరిష్ఠంగా 500శాతం టారిఫ్‌లు విధించాలని ప్రతిపాదించారు. అయితే, తాజా సవరణలతో ఈ పరిమితిని 100 శాతానికి తగ్గించారు. ఈ చర్యలు తీసుకునే అధికారాన్ని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు కట్టబెడుతూనే, దేశ ప్రయోజనాల దృష్ట్యా అవసరమైతే మినహాయింపులు ఇచ్చే వెసులుబాటును కూడా కల్పించారు.



# జ్వరం, దగ్గు, ఒళ్లు నొప్పులు
## పెరుగుతున్న కొవిడ్ కేసులు

- లైట్ తీసుకోవద్దంటున్న డాక్టర్లు
- దేశంలో మళ్లీ కొవిడ్19 పాజిటివ్ కేసులు
- జ్వరం, పొడి దగ్గు, ఒళ్లు నొప్పులతో ఆస్పత్రులకు
- మాస్కులు, భౌతిక దూరం మేలంటున్న డాక్టర్లు

దేశంలో కొవిడ్19 కేసులు మరోసారి పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. వాతావరణంలో వస్తున్న మార్పులతో వచ్చే సాధారణ జ్వరాలు, ఫ్లూగా భావించి చాలా మంది కొవిడ్ లక్షణాలను నిర్లక్ష్యం చేస్తున్నారని, దీనివల్ల వైరస్ వేగంగా వ్యాపించే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఏ చిన్న అనుమానాస్పద లక్షణం కనిపించినా స్వీయ వైద్యం చేసుకోకుండా, వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు. ప్రస్తుతం నమోదవుతున్న కేసుల్లో ప్రధానంగా జ్వరం, నిరంతరాయంగా వచ్చే పొడి దగ్గు, తీవ్రమైన ఒళ్లు నొప్పులు కనిపిస్తున్నాయని డాక్టర్లు చెబుతున్నారు. వీటితో పాటు విపరీతమైన అలసట, గొంతు నొప్పి, వాసన లేదా రుచి కోల్పోవడం వంటి లక్షణాలు ఉంటే ఆలస్యం చేయకుండా ఐసోలేషన్‌లో ఉండాలని స్పష్టం చేస్తున్నారు.



**జాగ్రత్తగా ఉండటమే మేలు..**

ముఖ్యంగా వృద్ధులు, శ్వాసకోశ సమస్యలు, మధుమేహం, ఇతర దీర్ఘకాలిక వ్యాధులున్నవారు మరింత అప్రమత్తంగా ఉండాలని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. పండుగలు, రద్దీగా ఉండే ప్రాంతాలకు వెళ్లేటప్పుడు కచ్చితంగా మాస్కులు ధరించాలని, శానిటైజర్ వాడకం, భౌతిక దూరం వంటి ముందస్తు జాగ్రత్తలను మళ్లీ అలవాటు చేసుకోవడం మంచిదని తెలియజేస్తున్నారు.



# జగన్నాథ రథచక్రాల్.. వస్తున్నాయ్!
## రేపటి నుంచి పూరీలో రథోత్సవం

- తొమ్మిది రోజుల పాటు జగన్నాథుడి శోభాయాత్ర
- బలభద్రుడు, సుభద్రతో జగన్నాథుడి సంబురం
- రథాలను లాగేందుకు వేలాదిగా పూరికి చేరుకుంటున్న భక్తులు
- దివ్యరథాన్ని స్పృశించినా పాపహరణం కలుగుతుందనే నమ్మకం



ప్రపంచ ప్రసిద్ధి చెందిన పూరీ జగన్నాథ రథయాత్ర గురువారం నుంచి అంగరంగ వైభవంగా ప్రారంభం కానుంది. తొమ్మిది రోజుల ఆధ్యాత్మిక ఉత్సవంలో స్వామివారిని దర్శించుకోవడానికి లక్షలాది మంది భక్తులు పూరీకి తరలివస్తుండడంతో సందడిగా మారింది. ఒడిశాలోని పూరీ దివ్య క్షేత్రంలో రథోత్సవం ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి. ఆషాఢ మాస శుక్ల పక్ష విదియ రోజున రథయాత్ర ఆరంభమవుతుంది. అంటే.. జులై 16న ప్రారంభమై, 24న రథయాత్ర ముగుస్తుంది. జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్ర తమ మేనత్త గుండిచా ఆలయానికి తొమ్మిది రోజుల పాటు రథాలపై విహరిస్తూ వెళతారు. గరుడ ధ్వజం ఉన్న రథంలో జగన్నాథుడు, తాళధ్వజ రథంలో బలరాముడు, పద్మధ్వజ రథంలో సుభద్ర.. మూలవిరాట్టులు కదిలివచ్చి మూడు రథాలను అధిరోహించి లోకసంచార సంకేతంగా బయలుదేరుతారు. జగన్నాథుడు కొలువుదీరిన రథం అన్నిటికన్నా ఎత్తుగా రూపుదిద్దుకుంది. మిగతా రెండూ ఒకదానికొకటి మరి కాస్త చిన్నగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ఆ రథాలకు అలంకరించే రంగురంగుల వస్త్రాలూ, రథాల పీఠాలూ, స్తంభాలూ, కొయ్య గుర్రాలూ.. అన్నీ వేటికవే ప్రత్యేకం.

**దివ్య రథాన్ని స్పృశించినా..**

జగన్నాథుడి దివ్య రథాన్ని దర్శించినా.. స్పృశించినా భక్తులకు సర్వ శుభాలు ప్రాప్తిస్తాయని ప్రగాఢ విశ్వాసం. పూరీలో కొలువుదీరిన జగన్నాథుని దివ్యక్షేత్రంతోపాటు దేశంలోని శ్రీకృష్ణ పరమాత్ముడి దివ్య మందిరాల్లో రథోత్సవ సందడి నెలకొంది. 9 రోజులు, 18 ఏనుగులు, 38 మంది మల్లయోధులు, 101వాహనాలు.. 149వ రథయాత్ర.. మొత్తంగా చూసుకుంటే 400 యేళ్లకు పైగా చరిత్ర ఈ రథయాత్రకు ఉందని తెలుస్తోంది.

**పూరి ప్రత్యేకత..**

దేశవ్యాప్తంగా ఉన్న పుణ్యక్షేత్రాల్లో పూరీ ప్రత్యేకతను సంతరించుకున్న దివ్యప్రదేశం. దేశంలో శంకరాచార్య స్థాపించి నాలుగు పీఠాల్లో తూర్పు వైపున గోవర్ధన పీఠం కొలువైన క్షేత్రం. దేశంలో నాలుగు ధామాల్లో ఇది ఒకటి. మొదటిది ఉత్తరానా బద్రీనాథ్.. ఆ తర్వాత పశ్చిమాన ద్వారక.. తూర్పున పూరీ క్షేత్రం.. దక్షిణాన రామేశ్వరం.. ఈ నాలుగు కలిపి ఛార్‌ధామ్‌గా అభివర్ణిస్తుంటారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఒకే చోట అన్నా చెల్లెళ్లు కొలువుదీరి నిత్యం దివ్య పూజలు అందుకుంటున్నారు. బలభద్రుడు తెల్లగా, సుభద్ర పసుపు రంగులో.. జగన్నాథుడు నల్లని రూపంలో దర్శనమిస్తూ భక్తులను మంత్రముగ్ధుల్ని చేస్తారు. అందుకే ఈ జగన్నాథుడికి నీలమాధవుడని పేరు. జగన్నాథుడు శ్రీకృష్ణుడి స్వరూపం. సోదరుడు బలభద్రుడు, సోదరి సుభద్రతో ఒకే పీఠంపై పూజలు అందుకునే విశిష్ట క్షేత్రంగా పూరి ఆలయం ఉంది.

